# ద్వంద్వ జీవితం

శ్రీ నీలకంఠం

"ఏమిట్రా! ఎప్పుడూ రాతేనా–? అవతల వ్యాపారం చూసుకునే దేమన్నా వుందా...?" అంది, వ్రాసుకుంటూన్న సూర్యాన్ని చూసి వాళ్ళమ్మ,—.

"ఏమీ లేదమ్మా...!" క్లుప్తంగా జవాబిచ్చి, పుస్తకాన్ని డస్కులోకి నెట్టేసి,—బేరానికి వచ్చిన వాళ్ళకి,—సరుకు యిచ్చి, పంపించారు సూర్యం,—

వీలుచిక్కి నప్పుడల్లా — ఆ పుస్తకంలో— యేదో—రాస్తుండేవాడు—తల్లినిచూచి దాచేవాడు.

......................

కొడుకును మేనమామకు వప్పగించింది, వెంకమ్మ చదువు నిమిత్తం—

ఆమె, కష్టించి—సంపాదించిన, యెనిమిది వందలు—అతని చేతిలో పోసింది. యేదో — తమ్ముడనీ, తన కొడుకును, ఒక యింటివాన్ని, చేస్తాడనే వుద్దేశ్యంతో,—

విద్యాబుద్ధులు చెప్పించాడు, యెనిమిది వందలు మ్రింగి,—

వస్తు వాహనాలు లేక పోయినా — తన కూతురునిచ్చి, పెళ్లిచేసేననిపించాడు కొన్నాళ్లకు—

పెళ్లియింది మొదలు- అల్లుణ్ణి—అనేక విధాలుగా—దూషించేవాడు తను...—

యేం చేస్తాడు సూర్యం...?

బయటకు, పోతే! యేపని చేతకాదు ... యేదన్నా, వళ్లువంచి, పనిచేద్దామంటే యిచ్చేదాత అగుపడలా,

అలానే, అన్నిటికి తలొగ్గి, మామగారి, పనులు, కొట్టువ్యవహారాలు, చూస్తుండేవాడు,—

అప్పుడప్పుడు, అమ్మతో, అనేవాడు,—"అమ్మా యీ బాధలు, యింకెన్నాళ్లు అనుభవించాలి...?"

ఆమె అనేది,—" యేంచేయను...నాయనా? నేనేమన్నా అనుకున్నానా— వ్యవహారాలు యిలా విషమిస్తాయని...?"

నిజమే! ఆమె యేంచేస్తుంది? డబ్బంతా మామ చేతుల్లోకి దొర్లిం తరువాత!—

మాతృదేవత, మాటకు, మారాడక, మౌనం వహించాడు సూర్యం—

అప్పుడప్పుడూ, తన కుమారుణ్ణి, తన తమ్ముడు- అనే మాటలు, విని—తరుక్కుపోయేది — ఆ తల్లి హృదయం—ఒక్కొక్క మాట — ఒక్కొక్క బాణంలా గుచ్చుకపోయేది— ఆమె గుండెలో,— ఆ మాతృ హృదయంలో — యెన్ని సముద్రాలు ఘోషిల్లాయో!-

అవును! ఘోషిల్లవూ! తను నవమాసాలు మోసి-కని-పెంచిన- కుమారుని - నానా అవస్తలు పెడుతూంటే,—

యేమన్నా అంటే, యిటు తమ్ముడూ—అక్కగారుగామరి —యెంతనొచ్చుకుంటారు.

చావుబ్రతుకులమధ్య వూగులాడుతూవుంది— ఆ తల్లిహృదయం!—

ఓ రోజు, — సేల్ టాక్సు పనిమీద—ఆఫీసుకు వెళ్లి—జోరున వర్షం కురుస్తున్నా—చలికి వణకుతూ- పనిముగించుకొని—యింటికివచ్చాడు సూర్యం.—

వచ్చీరాక ముందే! అతను భోజనం—చేయక ముందే—యముడిలాగర్జిస్తూ అన్నాడు—మామ,— "యేమయిందోయ్—నువ్వెళ్లిన పని—?"

వణకుతూన్న కంఠంతో సూర్యం- అన్నాడు,- "సేల్ టాక్సు తీసివేసారు...."

సంతోషిస్తాడనుకున్నాడు—పాపం!

"యేడిచావులే—వెధవ..."

వెధవనా — యెంతకఠోరంగావుంది హృదయానికి ఆ మాట!

రుద్ధమైన కంఠస్వరంతో సూర్యం అన్నాడు,- “వెధవనా! నీ కూతురు—చూడు!— వుందిగా- ముక్కలా”

కోపంతో—వణకుతూన్న, గొంతుకతో,— “నాకూతురును నిందిస్తావట్రా సూదర్బ్చేద్!” యేమి టేమిటో దొర్లుతున్నయ్ మామగారి నోటినుంచి,—

కళ్ళంట నీళ్ళు కారుస్తూ — సహించలేక అన్నాడు సూర్యం, — “అనవసరంగా తిడతారు దేనికి...?”

“ఛోరా! వెధవ! నా యింట్లోంచిఫో! తేరగా తింటానికి —యెక్కణ్నుంచి వస్తుంది...?

తేరగా తింటున్నా నా...?యీఅయిదేళ్లనుంచి —అయిదువేలు సంపాదించి పెట్టానే......... స్వార్థపరుడు—

హృదయంలో చేయిపెట్టి— కెలికి నట్లయింది.

ప్రకృతి తోపాటు, హృదయంలో తుపాను రేగింది...

యెదురుగావున్న తల్లినిచూచి — అన్నాడు సూర్యం,—

“అమ్మా—!”

ఆమె పలకలా!

“మామా! వెళ్తున్నా! యీ విశాల ప్రపంచంలో కూడు దొరక్క పోదులే...” వుండలేక, బయటకి వచ్చాడు అతను-

భార్యకూడ తండ్రిని యెదిరించి బయటకు వచ్చేసింది.—

ఆమె వెంట తల్లికూడా బయలుదేరింది.

తల్లినీ, భార్యనూ—తీసుకొని—సూర్యం,— మిత్రుడు—వెంకటేశ్వర్లు యింటికి వచ్చాడు:

వెంకటేశ్వర్లు — మిత్రుని—విషమ స్థితికి— సానుభూతి వాక్యాలు చెప్పి—కొంతడబ్బుసాయంతో చిన్న వ్యాపారం పెట్టించాడు.

జరిగి పోయిన విషయాలు—తలపుకొచ్చినప్పు డల్లా—సూర్యం హృదయంలో తూపాను — చెల రేగేది—

రోజు—.యేదో వ్రాసుకుంటూ — వ్యాపారం చేస్తుండేవాడు...

* * *

ఆ రోజు ప్రొద్దున—తల్లి—కొడుకు మంచం వేపుచూచింది—ఖాళీమంచం కనుపించిందామెకు— దాంతో—గుండె తబేలుమంది—

కొడుకు వస్తాడేమోనని—సాయంకాలం వరకు- చూచాయ్—ఆ రెండుప్రాణాలు.

వచ్చే సూచనలు కనిపించలా—

మామూలు ప్రకారం—మిత్రుడు వెంకటేశ్వర్లు వచ్చేసరికి—

తల్లిఅంది,— “బాబూ! సూర్యం ప్రొద్దుటి నుంచి కన్పించలా—యెక్కడికెళ్ళాడో!”

ఆలోచించాడు దారితెన్ను కనిపించలా-

* * *

రెండురోజులయింది. సూర్యం యింటికి రాలా!

వెంకటేశ్వర్లు — మిత్రున్ని — వెదికాడు— విసుగూ—విరామం లేకుండా—!

ప్రతిఫలం శూన్యం—

ఉదాసీనంగా—మౌనంతో — కూడుకొన్న— మొహంతో—అతను రావడంచూచి,— సూర్యంతల్లీ- భార్యా—అడిగారు,—

“ఏం బాబూ! జాడేమన్నా దొరికిందా...?”

తలూపాడు లేదన్నట్టు—

భోరున యేడ్చాయ్—ఆ రెండుప్రాణాలు—

కొంత సేపయిం తరువాత, వెంకటేశ్వర్లు అన్నాడు,—“డస్కులో పెట్టమని — నా పెన్ యిచ్చాను—వుత్తరం రాయాలి...తాళాలుయివండీ-”

తల్లి మాట్లాడకుండా...తాళాలు—యిచ్చింది.

డస్కు సొరుగు బయటికి లాగేసరికి—ఒక డైరీ—చిన్న కాగితపు ముక్క—ముందుకనుపడ్డాయ్!

కాగితం చదివి—డైరీ —చదివాడు.

1920–మే 20:—నాతల్లి—నన్ను—మామగారిచేతుల్లో పెడుతూ, యెనిమిదివందలు పోసింది; నన్ను పెంచమని—డబ్బునుచూచి సరే నన్నారు. నేను—ఆ రోజున్నే క్రొత్త గృహంలో కాలుపెట్టాను—యెనిమిదినుంచి, 4 ఏండ్లలో పైనల్లో కూర్చున్నాను.

తరువాత—పరీక్ష పోయిందని తెలుసుకొని—తన స్వార్థానికి—వున్న గుమస్తాను-వూడపీకి—నన్ను-ఆస్థానంలో యిరికించారు—అన్నిటికి—వప్పుకోవలసి వచ్చింది—మా అమ్మను చూచి,—

1925–జూన్ 11:—లక్ష్మి అనే భాగ్యవంతుల అమ్మాయితో—అపూర్వ పరిచయ మేర్పడింది.

జూలై-5:—మామగారి కొడుకు—నన్ను అనరాని మాటన్నాడు—ఓర్చుకోలేక, ఒక గలేతా యిచ్చాను. అది నెపంగా—నన్ను—మామ-మా అమ్మ చూస్తుండగానే, కొట్టిన దెబ్బలు, అన్నీ యిన్నీ కావు—చూస్తూ వూరుకుంది మా అమ్మ.

19‥6–ఆగస్టు 15:—నన్నూ—లక్ష్మిని చూచాడు—సినిమా థియేటరులో—మా మామ. అగ్గయిపోయాడు. పిల్లిమీద — ఎలుకమీద పెట్టి తిట్టేవాడు.

డిసెంబర్ 19:—మా అమ్మతో అన్నా—"అమ్మా! యీ యింట్లో వుండడం కష్టం—వెళ్దాంరా-నేను నిన్ను సుఖపెట్టేమార్గంచూచే వుంచాను-లక్ష్మి అండచూచుకొని అన్నా—కానీ-మా అమ్మ వినలా—!

1935...యీ యెనిమిదేండ్లూ, దెబ్బలు తింటూనే వున్నా మా అమ్మ చూస్తూనేవుంది. నోరు విప్పి "యిదేమి" అనలా. కన్న-కొడుకును కొట్టి—కోస్తున్నా—సహిస్తుంది కాబోలు—ఆ మాతృ హృదయం—

1939—ఏప్రియల్ 26. పెళ్ళిచేసాడు, తన కూతురినిచ్చి, వస్తువాహనాలు లేకుండా!

1940 నవంబర్ 10:— పెళ్ళిసంగతివిని, — లక్ష్మి నన్నొదిలి యెక్కడికో వెళ్ళిపోయింది. ఆనాటి నుంచీ, నా అదృష్ట లక్ష్మి పోయినట్టయింది.

1941 జులై 17: —సేల్ టాక్సు, నిమిత్తం ప్రొద్దుట నుంచీ, లెక్కలు సరిచేయించాడు మా మామగారు. అన్నీ సరిచేసుకొని, లెక్కలు పట్టుకొని, వెళ్లి సంతకం చేయించుకొచ్చాను. యెందుకో—మండిపడ్డాడు మామ నా మీద—మంచిచేసినా—తప్పే—చచ్చేరోజు వచ్చింది.

జీవితం మీద విరక్తి—అసహ్యం—పుట్టింది. యెదిరించాను. అంతే,—బయటకు నెట్టేసాడు, యింట్లోంచి.

తల్లీ—భార్యతో — కట్టు గుడ్డతో బయలుదేరాను.

మిత్రుడు ఆహ్వానించి-నన్ను మనిషిగా చేసాడు. హృదయంలో—ఆవేదనా — తను కష్టించి—సంపాదించింది—అయిదు సంవత్సరాలకు అయిదువేలు—తల్లి — చెయటూడ్చి సంపాదించింది అంతాపోయింది. జీవించే వుపాయం......స్నేహితులు యెంతకాలం—విసిగిపోయింది నా హృదయం—యెక్కడికన్నా-వెళ్ళిపోతే — కొంత శాంతి కలుగుతుందేమో!

1941 సెప్టెంబర్ 17:—సరిగ్గా, యీ రోజుకు రెండు నెలలు......యెక్కడికన్నా పోదామంటే సంసారం...... వెళ్ళకపోతే, హృదయానికి శాంతిలేదు....యీ రెండు నెల్లు యీ సమస్యతోనే పోట్లాడింది మనసునిన్న—నిశ్చయించుకున్నా— యెటన్నా వెళ్లిపోయి—ఓ రెండు నెలలు అజ్ఞాతంగావుంటేనే — హృదయానికి శాంతి వుండదు. ప్రొద్దునే—వెళ్తాను-

డైరిలో వ్రాసిన పైసంగతులు చదివి వెంకటేశ్వర్లు, కళ్లనీరు తెచ్చుకొని—అన్నాడు,— "తొందర పడకండి! సూర్యం డబ్బుసంపాదనకొరకు మిమ్మల్ని విడిచి వెళ్ళారు. నేను వెదకి—తీసుకవస్తా..." స్టేషన్ కు దారి తీసాడతను.........